www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 253 | గురువారం | 13- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## ఎండాకాలంలో రాగి జావా ఎంతో పౌష్టిక ఆహారం




3

## తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్న

# బర్డ్ ఫ్లూ



- బర్డ్ ఫ్లూతో పెద్ద సంఖ్యలో మరణిస్తున్న కోళ్లు
- బర్డ్ ఫ్లూ అంటు వ్యాధి కాదు.. ఈ లక్షణాలుంటే జాగ్రత్త

తొలిఅడుగు డెస్క్ : ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలను బర్డ్ ఫ్లూ వైరస్ భయం వణికిస్తోంది. కొన్నివారాలుగా చాలా చోట్ల ఫారాల్లో లక్షల సంఖ్యలో కోళ్లు మరణించాయి. బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి చెందుతోందని నిర్ధారణ కావడంతో పశుసంవర్ధక శాఖ అడ్వైజరీ జారీ చేసింది. కోళ్లు, గుడ్ల ఎగుమతులు, దిగుమతులను ఆపేసి రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఇది చికెన్ లవర్స్‌కు పెద్ద షాకే. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ముక్క లేనిదే ముద్ద దిగదని భీష్మించుకుని కూర్చుంటే అయిపోతారు. సో ఈ విషయంలో కొద్ది రోజులు మీరు జాగ్రత్తగా ఉండాల్సిందే.

ప్రస్తుతం ఏపీ, తెలంగాణల్లో ఒక్కటే కాదు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ విజృంభిస్తోంది. అంతటా ఫారాల్లో పెంచుతున్న కోళ్లు బర్డ్ ఫ్లూతో పెద్ద సంఖ్యలో మరణిస్తున్నాయి. గోదావరి జిల్లాల్లో వేలాది కోళ్ళు చనిపోయాయి.

2

## కమల్ హాసన్‌కి కీలక పదవి



తొలిఅడుగు, చెన్నై, మక్కల్ నిది మయ్యమ్ (ఎమ్ఎన్ఎమ్) పార్టీ అధినేత, విశ్వనటుడు కమల్ హాసన్‌ను అధికార డీఎంకే పార్టీ రాజ్యసభకు పంపనుందని

2

## ఎన్నికల్లో ఉచితాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది మంచి పద్ధతి కాదని పేర్కొంది. ఉచితంగా రేషన్,

2

## చూస్తుండగానే తగలబడిపోయింది



తొలిఅడుగు, డెస్క్ : గత కొంతకాలంగా ఎలక్ట్రిక్ స్కూటర్ల భద్రత పట్ల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రతి రోజూ ఏదో ఒకచోట ఈ స్కూటర్లు పేలిన ఘటనలు ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. తాజాగా అలాంటి ఘటనే గ్రేటర్ నోయిడాలో తీవ్ర కలకలం రేపింది. ఒక డెలివరీ బాయ్ బైక్ ఆర్డర్ పూర్తి చేయడానికి వెళుతుండగా అతని ఇ-స్కూటర్ ఊహించని విధంగా మంటల్లో చిక్కుకోవడంతో ఆందోళన మరింత తీవ్రమైంది. గ్రేటర్ నోయిడా గార్ సిటీ సెవెన్త్ అవెన్యూ సొసైటీలో డెలివరీ బాయ్ ఎలక్ట్రిక్ స్కూటర్ అగ్నిప్రమాదానికి గురైంది. తొలుత బ్యాటరీ కంపార్ట్‌మెంట్ నుండి పొగలు రావడం కనిపించింది. ఆ తరువాత స్కూటర్ మంటలు అంటుకుని పేలిపోయింది.

## హైదరాబాద్‌లో హై టెన్షన్

– నిందితులను పట్టుకుని శిక్షిస్తాం: హైదరాబాద్ జాయింట్ సీపీ విక్రమ్ సింగ్ ఏమన్నారంటే..

తొలిఅడుగు, హైదరాబాద్ : టప్పచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు (బుధవారం) తెల్లవారుజామున హనుమాన్ దేవాలయంలో శివాలయం ఉంది.



2

## చెరువుల ఆక్రమణలపై 'హైడ్రా' ఉక్కుపాదం




తొలిఅడుగు, హైదరాబాద్ : చెరువుల ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం

2

## తెలంగాణలో మళ్లీ కులగణన సర్వే

ప్రత్యేకంగా వారి కోసం మాత్రమే..



తొలిఅడుగు, హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో సమగ్ర కులగణన సర్వే రిపోర్ట్‌పై చేసిన ప్రకటనపై అటు ప్రతిపక్షాలు.. ఇటు బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నాయి. దీంతోపాటు.. మాటల యుద్ధం కూడా కొనసాగుతోంది.. కులగణన సర్వే రిపోర్ట్ చరిత్రాత్మకమని ఈ సర్వే ద్వారా దేశానికి తెలంగాణ రోల్ మోడల్ అవుతుందని ఆశించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సర్వేలో బీసీల జనాభా గణనీయంగా తగ్గడంపై బీసీ సంఘాల నుంచి అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఈ తరుణంలో రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది.. తెలంగాణలో మళ్లీ కులగణన సర్వే చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం

2

## డీఎస్సీ 2008 అభ్యర్థులకు భారీ ఊరట




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డీఎస్సీ 2008లో నష్టపోయిన బాధితులకు మరోవారంలో కొలువులు దక్కనున్నాయి. గతంలోనే ఈ మేరకు ప్రకటన ఇచ్చనప్పటికీ దానిని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోలేదు. దీంతో మరో మారు డీఎస్సీ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే ఈ సారైనా ప్రభుత్వం మాటమీద నిలబడుతుందో.. లేదో.. అన్నది వేచిచూడాల్సిందే. అసలు సంగతేమంటే.. డీఎస్సీ-2008లో నష్టపోయిన మొత్తం 1399 మంది అభ్యర్థులకు విద్యాశాఖ వారం రోజుల్లో కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు

2

## చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలి

తొలిఅడుగు, అమరావతి : ఎపి ప్రభుత్వం మీద వ్యతిరేకత రోజురోజుకీ పెరుగుతోందని వైఎస్ఆర్ సిపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లాలో తాడేపల్లి సీనియర్ నేతలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ ప్రసంగించారు. సిఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీల్లో ఏవీ నెరవేర్చడం లేదని దుయ్యబట్టారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత రోజు రోజుకీ తీవ్రమవుతోందని జగన్ తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై చంద్రబాబు చేతులెత్తేశారని విమర్శలు గుప్పించారు. అందుకే ఏవేవో సాకులు చెబుతూ అవి ప్రజలు నమ్మేలా ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు వంచన, దారుణ మోసాలను.. మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని



2

## తెలంగాణలో స్థానిక ఎన్నికలకు బ్రేక్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

తొలిఅడుగు:హైదరాబాద్ ఫిబ్రవరి 12 : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడింది. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో



2

# కమల్ హాసన్‌కి కీలక పదవి

మొదటిపేజీ తరువాయి

తెలుస్తోంది. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు, సీఎం ఎం కె స్టాలిన్.. కేబినెట్‌లోని మంత్రి శేఖర్ బాబు ద్వారా కమల్ హాసన్‌కు సమాచారం పంపినట్లు సమాచారం. ఈ ఏడాది జులైలో డీఏంకే పార్టీకి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు పదవి కాలం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో కమల్ హాసన్‌ను పెద్దల సభకు పంపేందుకు డీఏంకే సన్నాహాకాలు చేస్తోంది. అయితే గతేడాది మే మాసంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో డీఏంకేతో మక్కల్ నిది మయ్యమ్ పొత్తు పెట్టుకొంది. అయితే ఈ ఎన్నికల్లో కోయంబత్తురు నుంచి కమల్ హాసన్ బరిలో నిలవాలని భావించారు. ఆ క్రమంలో కోయంబత్తురు నియోకవర్గంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కానీ ఈ లోక్ సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై బరిలోకి దిగారు. దీంతో డీఏంకే అధినేత, సీఎం ఎం.కె. స్టాలిన్ సలహా సూచనలతో ఎన్నికల బరి నుంచి పోటీ చేయాలనే ఆలోచనను ఆయన విరమించుకొన్నారు.

# ఎన్నికల్లో ఉచితాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ఇస్తుంటే ప్రజలు పని చేసేందుకు ఇష్టపడరని వ్యాఖ్యానించారు. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, అగస్టిన్ జార్జి మాసిహ్‌తో కూడిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

"దురదృష్టవశాత్తూ.. ఉచితాల వల్ల ప్రజలు పనిచేయడానికి ఇష్టపడటం లేదు. వాళ్లకు ఉచితంగా రేషన్ అందుతోంది. ఏ పనిచేయకుండా డబ్బులు వస్తున్నాయి" అని ధర్మాసనం అభిప్రాయపడింది. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలనే ఉద్దేశం మంచిదేనని, అయితే వారిని సమాజ అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని పేర్కొంది. దీనిపై అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి సమాధానమిస్తూ, పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే దశలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యల పరిష్కారానికి యోచిస్తోందని చెప్పారు. దీంతో ధర్మాసనం తిరిగి స్పందిస్తూ పట్టణ పేదరిక నిర్మూలన మిషన్ ఎంత కాలం పనిచేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఆరు వారాల తర్వాత తిరిగి విచారణ జరుపుతామని పేర్కొంటూ కేసును వాయిదా వేసింది. రోహింగ్యా శరణార్థులకు ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూళ్లలో అవకాశం కల్పించాలని కోరుతూ దాఖలైన మరో పిటిషన్‌పై కూడా సుప్రీంకోర్టు బుధవారం విచారణ జరిపింది. విద్య విషయంలో పిల్లల పట్ల వివక్ష ఉండరాదదన్న కోర్టు.. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది

# హైదరాబాద్‌లో హై టెన్షన్

అయితే ఈ ఆలయంలో శివలింగం వెనుక భాగంలో గుర్తుతెలియని దుండగులు మాంసపు ముద్దను వేయడంతో ఉదయం దర్శనానికి వచ్చిన భక్తులు ఇది గమనించి ఆందోళనకు గురయ్యారు దీంతో పెద్ద ఎత్తున హిందూ సంఘాలు, హిందువులు దేవాలయం వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం జరగాలని నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ సిబ్బంది, భక్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ ఘటనపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆలయాలను అపవిత్రం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే అనేక చోట్ల ఇదే జరిగిందని అన్నారు. పోలీసులు ఇలాంటి కేసుల్లో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సీరియస్ అయ్యారు. పవిత్ర ఆలయాల్లో కొంతమంది కావాలని ఆవు మాంసం పడేస్తున్నారని రాజాసింగ్ ఆరోపించారు.

**– నిందితులను పట్టుకుని శిక్షిస్తాం: హైదరాబాద్ జాయింట్ సీపీ విక్రమ్ సింగ్ ఏమన్నారంటే..**

ఆలయంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని హైదరాబాద్ జాయింట్ సీపీ విక్రమ్ సింగ్ హెచ్చరించారు. సంఘటన స్థలాన్ని ఇవాళ సీపీ విక్రమ్ సింగ్ పర్యవేక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇక్కడ సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని ఈరోజు సాయంత్రం వరకు అక్కడ సీసీటీవీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఒక కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కచ్చితంగా పోలీసులు నిందితులను పట్టుకొని వారిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతవరకు సమన్వయం పాటించాలని ప్రజలను కోరారు.

# తెలంగాణలో మళ్లీ కులగణన సర్వే

మొదటిపేజీ తరువాయి

భట్టి విక్రమార్క ప్రకటించారు. 3.1 శాతం మంది కుల గణన సర్వేలో పాల్గొనలేదని.. వారి కోసం మళ్లీ సర్వే చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 16 నుండి 28 వరకు కులగణన రీ సర్వే చేపట్టనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్లు ఆన్‌లైన్, టోల్ ఫ్రీ నంబర్ లేదా మండల కార్యాలయానికి వెళ్లి తమ వివరాలు ఇవ్వొచ్చని భట్టి తెలిపారు. సచివాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కులగణన సర్వే లెక్కలు వెల్లడించాం.. దీనిపై సభలో చర్చ కూడా జరిగిందని భట్టి విక్రమార్క తెలిపారు.

# చెరువుల ఆక్రమణలపై 'హైడ్రా' ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి

మోపుతోంది. కొంపల్లి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ సరిహద్దుల్లోని తుమ్మారు చెరువులో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల్లో కొందరు తమ భూమి ఉందని మట్టితో చెరువును పూడ్చారు. అలా పూడ్చిన స్థలంలో కొన్ని షెడ్లు నిర్మించి, వాటిని కిరాయికి కూడా ఇచ్చారు. దీనిపై మేడ్చల్, దుండిగల్, గండిమైసమ్మ, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సర్వే నిర్వహించిన నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించారు.

దీనికితోడు స్థానికంగా ఉన్న కొంతమంది చెరువులో మట్టిని నింపుతున్నారని హైడ్రా అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం చెరువులో మట్టి నింపుతున్న టిప్పర్‌ను ఆర్‌డీఎఫ్, నీటిపారుదల, హైడ్రా అధికారులు పట్టుకొని పేట్‌బషీరాబద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు మట్టిని నింపుతున్న టిప్పర్ యజమానిపై కేసు నమోదు చేశారు. దీనిపై స్పందించిన హైడ్రా అధికారులు తుమ్మారు చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో వెలిసిన రేకుల షెడ్లు, ప్రహరీని పోలీసుల సహాయంతో నేలమట్టం చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, చెరువులకు పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు.



తుమ్మారు చెరువు 44 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, సగం మేర కబ్జాకు గురైంది. దుండిగల్, గండిమైసమ్మ మండల పరిధిలోని దూలపల్లి గ్రామ ప్రభుత్వ సర్వే నంబరు 1, 2లో ఉంది. మరికొంత మేడ్చల్ మండలం, గుండ్లపోచంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబరు 388, 523, 524, 534, 535, 536, 537ల్లో అదేవిధంగా కాజాగూడ గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 29లో విస్తరించి ఉంది. ఈ చెరువులో వెలసిన అక్రమ షెడ్లను కూల్చివేసిన హైడ్రా, ఇరిగేషన్ అధికారులు ఇకముందు కూడా కబ్జాకు గురికాకుండా ఉండేందుకు చర్యలు చేపడతారా? లేక కూల్చివేతలతోనే సరిపెడతారా? అనే సందిగ్ధంలో ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు సమన్వయంతో కబ్జాకు గురవుతున్న తుమ్మారు చెరువును కాపాడి, రాబోయే తరానికి అందజేయాలని స్థానికులు కోరుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్న బర్డ్ ఫ్లూ

మొదటిపేజీ తరువాయి

మహారాష్ట్రతో పాటు తెలంగాణలో కూడా బర్డ్ ఫ్లూ కేసులు బైటపడటంతో.. చనిపోయిన కోళ్లనుండి శాంపిల్స్ సేకరించి టెస్టులు చేపట్టారు. పెరవలి మండలం కానూరు గ్రామంలో తీసుకున్న కోళ్ల శాంపిల్స్ లో బర్డ్ ఫ్లూ పాజిటివ్ గా నిర్ధారణ అవ్వడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. తూర్పుగోదావరి జిల్లా కానూర్, పశ్చిమ గోదావరి సహా అనేక చోట్ల ఇప్పటికే ప్రభుత్వ అధికారులు చికెన్ షాప్ లను మూసి వేయించారు. ముఖ్యంగా ఇప్పటికే బర్డ్ ఫ్లూ సోకిన ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. అందుకని ముక్క లేకుండా మాకు ముద్ద దిగదు అనుకునేవాళ్లు ఈ కొద్ది రోజుల వరకూ జాగ్రత్తగా ఉండితీరాలని పశుసంవర్ధక శాఖ అడ్వైజరీ జారీ చేసింది.

**– ఇలా చేస్తే బర్డ్ ఫ్లూ సోకే అవకాశం..**

బర్డ్ ఫ్లూ వైరస్ సహజంగా జంతువులు, పక్షుల నుంచి మనుషులకు సోకుతుంది. ఎక్కువగా కోళ్ళనుండి వ్యాప్తి చెందే అవకాశముంటుంది. బర్డ్ ఫ్లూ బారినపడ్డ జంతువులు, పక్షులకు దగ్గరగా ఎక్కువసేపు గడిపినా.. ఈ వ్యాధి సోకిన కోళ్లను తిన్నా మనుషలకు వ్యాపించే అవకాశముంటుంది. చికెన్‌ను బాగా శుభ్రం చేసి ఉడికించడం ద్వారా అందులోని వైరస్ చనిపోయే అవకాశముంటుంది. ఉడికీ ఉడకని చికెన్ తినడంద్వారా ఇది మనుషలకు వ్యాపించే ప్రమాదముంది. అందుకే ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాప్తి ఎక్కువగా వున్న నేపథ్యంలో చికెన్ తినకుండా వుండటమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**– బర్డ్ ఫ్లూ అంటు వ్యాధి కాదు.. ఈ లక్షణాలుంటే జాగ్రత్త..**

బర్డ్ ఫ్లూ అనేది అంటువ్యాధి కాదు. ఒకరి వ్యక్తి నుంచి మరొకరికి వ్యాపించదు. కానీ జంతువులు, పక్షుల నుంచి మనుషలకు మాత్రం వ్యాపిస్తుంది. పక్షుల్లో ఇది మరణాలకు దారితీస్తుంది. అలాగే



మనుషుల్లో కూడా సమయానికి వైద్యం అందకుంటే ఇది ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించగానే వైద్యసహాయం పొందడం ఉత్తమం. బర్డ్ ఫ్లూ సోకితే 2 నుండి 6 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. జ్వరం, జలుబు, ముక్కుకారడం, శ్వాస తీసుకోడంలో ఇబ్బంది, ముక్కు మూసుకుపోవడం, గొంతునొప్పి, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

# డీఎస్సీ 2008 అభ్యర్థులకు భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి

ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వారందరినీ సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా నియమిస్తూ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉమ్మడి ఏపీలో అప్పట్లో చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయంతో ఉత్తమ మార్కులు సాధించినా.. మెరిట్ జాబితాలో ఉన్నప్పటికీ బీఈడీ అభ్యర్థులు ఉద్యోగాలకు దూరమయ్యారు. దీంతో అప్పటి నుంచి తమకు న్యాయం చేయాలని వారంతా సర్కార్‌తో పోరాడుతూనే ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వారందరికీ కాంట్రాక్టు విధానంలో ఎస్జీటీ ఉద్యోగాలను మినిమం టైమ్ స్కేల్ కింద ఇవ్వాలని 2024 సెప్టెంబరు 24న నిర్ణయం తీసుకుంది. 2008 డీఎస్సీలో నష్టపోయిన వారిలో 2,367 మంది అభ్యర్థులు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ లెక్కలు తీసింది. ఆ మేరకు వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన కూడా చేశారు. రేవంత్ సర్కార్ ఆదేశాల మేరకు వీరందరికి కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చేందుకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. మరో వారం రోజుల్లో వారికి నియామకపత్రాలు అందజేస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు గత ఏడాది నవంబర్‌లో ఈవీ నరసింహారెడ్డి ప్రకటించారు కూడా. వీరికి వేతనం కింద నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు. కానీ ఆ తర్వాత అతీగతీ లేకుండా పోయింది. మళ్లీ దాదాపు రెండు నెలల తర్వాత ఆ ప్రస్తావన మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా డీఎస్సీ బాధితులందరి ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని, కాంట్రాక్టు విధానంలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ)గా పని చేస్తామంటూ ధ్రువీకరించాలని విద్యాశాఖ కోరింది. ఇందుకు 1382 మంది అంగీకరించారు. నియామక పత్రాల అందజేతకు సీఎం రేవంత్‌రెడ్డి నెల రోజుల క్రితమే ఆమోదం తెలిపారు. అయితే కొందరు హైకోర్టును ఆశ్రయించగా.. ఉద్యోగాలు ఇవ్వడంపై జాప్యం నెలకొంది. తాజాగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చేందుకు ఎట్టకేలకు సిద్ధమైంది.

# చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలి

సూచించారు. అందుకోసం రోజూ ప్రజల్లో ఉండాలని, ప్రజలతో మరింత మమేకం కావాలని జగన్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంఎల్ఎలు, ఎంపిలు, జడ్పిటిసిలు, మున్సిపల్ ఛైర్ పర్సన్లు, వైసిపి నేతలు, తదితరలు పాల్గొన్నారు.

# తెలంగాణలో స్థానిక ఎన్నికలకు బ్రేక్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

సర్కార్ ఉందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. వచ్చే నెలలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి చట్టం చేస్తామన్నారు. ఆ తర్వాత కేంద్రం దృష్టికి తీసుకెళ్తామన్నారు. దీంతో రిజర్వేషన్లే తేలే వరకు ఎన్నికలు లేవని స్పష్టమైంది.

# ఎపిలో పెట్టుబడులకు సిఫి ఛైర్మన్ సుముఖత

**తొలిఅడుగు, అమరావతి :** ఎపిలో పెట్టుబడులకు సిఫి ఛైర్మన్ సుముఖత వ్యక్తం చేశారని మంత్రి లోకేష్ తెలిపారు. సిఫి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజుతో లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో లోకేష్ మాట్లాడారు. విశాఖలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుపై సమావేశం జరిపామన్నారు. ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మంత్రి లోకేష్ వివరించారు. దీంతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై సిఫీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజుకు వివరణ ఇచ్చామన్నారు.

# ఘనంగా రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం: రేగంటి శ్రీనివాస్

తొలి అడుగు, కల్వకుర్తి, ఫిబ్రవరి 12 : కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలోని అయ్యప్పకొండ నందు శివాలయములో తృతీయ వార్షికోత్సవము శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణమహోత్సవ ఆహ్వాన పత్రికను ఆలయ నిర్మాణదాత రేగట్టి శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక కరపత్రాలను శివదీక్ష శివస్వాములు విడుదల చేశారు. ఈ యొక్క కార్యక్రమలు ఫిబ్రవరి 14 తారీకు నుండి ఫిబ్రవరి 16వ తారీకు ఆదివారం వరకు జరుగుతాయి అని శ్రీనివాస్ తెలియజేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరారు



ఈ కార్యక్రమంలో శివదీక్ష గురుస్వాములు సాయిలు శ్రీను, అశోక్, గోపాల్, వెంకట్ %దీఎ=%, గోవర్ధన్, గణేష్, అమర్, దేవరాజ్, దుర్గప్రసాద్, రాజు, వెంకటేష్, శివ, మల్లేష్, నరేష్, శ్రీహరి, శివదీక్ష శివస్వాములు పాల్గొన్నారు.

# ఘనంగా జండా ఆవిష్కరణ: 1104 యూనియన్ సభ్యులు



తొలి అడుగు, కల్వకుర్తి ఫిబ్రవరి 12: 75 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ప్లాటినం 1104 యూనియన్ సందర్భంగా అమనగల్ సబ్ డివిజన్‌లో బుదవారం ఘనంగా జెండా ఆవిష్కరణ బాణాసంచా కాల్చి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రమేష్ మరియు డివిజన్ సెక్రెటరీ లక్ష్మణ్, సబ్ డివిజన్ నాయకులు అశోక్, శ్రీనివాస్, భాను ప్రకాష్, ప్రభుదాస్, దేవిలాల్, వెంకటయ్య, మోజాం, వెంకటేష్, విజయ్, మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి మండల కేంద్రంలో ఉద్యమ నాయకుడు ఠాగూర్ బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలు

తొలి అడుగు, కల్వకుర్తి, ఫిబ్రవరి 12: తలకొండపల్లిలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు తెలంగాణ ఉద్యమ నాయకుడు ఠాగూర్ బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలను బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ పుట్టపాడు మల్లేష్,తుమ్మ నరసింహ ఆంజనేయులు యాదగిరి గణేష్ నరసింహారెడ్డి, జూలపల్లి శ్రీను పెరుమండ్ల సురేష్ యాదగిరి శేఖర్ రాము శ్రీనివాస చారి అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



తొలి అడుగు, కల్వకుర్తి, ఫిబ్రవరి 12 : కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో మంగళవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు కాలిపోయి నష్టపోయిన కొమ్ము లక్ష్మమ్మ కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకుల కోసం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డితో కలిసి సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ వ్యక్తిగతంగా 10000 రూపాయల ఆర్థిక సాయంని అందజేశారు. అదేవిధంగా ఇల్లు కాలిపోయినందుకు గాను ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కొయ్యల పుల్లయ్య, గుడ్డటి కిష్టాలు, దాసరి మహేష్, గంగపు అంజి, మారేపల్లి శ్రీను, సిమ్ముల తిరుపతిరెడ్డి, కృష్ణయ్య, చంద్రయ్య, సత్యం, ఉడుత పరమేష్, భరత్ గౌడ్, గడుసు రాజేష్,గంగపు ప్రశాంత్ పాల్గొనడం జరిగింది.

# ఎండాకాలంలో రాగి జావా ఎంతో పౌష్టిక ఆహారం

**– లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డా, కోటేశ్వరరావు**

తొలి అడుగు, కల్వకుర్తి ఫిబ్రవరి 12: కల్వకుర్తి నియోజకవర్గం కర్తల్ మండలంలో లైన్స్ క్లబ్ వారు ఒక గ్లాసు రాగి జావా మూడు గ్లాసుల పాలతో సమానమని పోషకాల పరంగా పిల్లలకు రాగి జావా ఇప్పటినుంచి అలవాటు చేసుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డా. కోటేశ్వరరావు అన్నారు. బుధవారం కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో లయన్ డాక్టర్ వి. దామోదర్ రెడ్డి మనవరాలు ఆశికా రెడ్డి పాశం పుట్టినరోజు సందర్భంగా రాగి జావా అంబలిని ప్రజలకు పంపిణీ చేసి ఆయన ప్రారంభించారు. అదేవిధంగా కేశంపేట మండలం పాటిగడ్డ మరియమ్మ పాఠశాల వద్ద లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బస్ షెల్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో రాగిజావ తాగడం మూలాన చల్లదనంతో పాటు విటమిన్ సి లభిస్తుందని అన్నారు. రోజువారి ఆహారంలో మూడో వంతు చిరుధాన్యాలు ఉండేలా చూసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని తెలిపారు. కడ్తాల్ బస్టాండ్ బాటసారులకు చుట్టుపక్కల వారికి రాగి జావాను అందజేశారు. సుమారు 500 మందికి రాగి జావా అందజేసినట్లు లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్సిఎఫ్ కోఆర్డినేటర్ జి. చెన్న కిషన్ రెడ్డి, జోన్ చైర్మన్ సంపత్ జనార్ధన్ రెడ్డి, రీజియన్ చైర్మన్ తేప్ప శ్రీను, క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి దోనా దుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, జిల్లా చైర్మన్ జూలూరి రమేష్, ఓంకారం, జూలురి లింగయ్య, సునంద, లయన్స్ క్లబ్ సభ్యులు డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, గంప శ్రీను, పిప్పళ్ళ వెంకటేష్, కండె సత్యం, జనార్ధన్ రెడ్డి, వేణువంతులు, దూదే రాజేందర్, చేగూరి వెంకటేష్, లక్ష్మయ్య, జహంగీర్ అలీ, అస్గర్ అలీ, తరుణ్, శ్రీకాంత్, క్యాబినెట్ సెక్రటరీ సత్యనారాయణ, సెకండ్ వైస్ గవర్నర్ సురేష్ జిగ్ నాని, తాళ్ల అంజయ్య, కే యాదయ్య, అంజిరెడ్డి, మోహన్ రెడ్డి, పాండు రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ, బిచ్చ నాయక్, లక్ష్మయ్య, లయన్స్ క్లబ్ పి ఆర్ ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్: మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్

**– బాధిత కుటుంబాలకు 10,000 ఆర్థిక సాయం**

తొలి అడుగు, కల్వకుర్తి, ఫిబ్రవరి 12: కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని మృతి చెందిన మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కొండంత భరోసానిస్తుంది. మండలంలో అనేక కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు తానున్నానని భరోసానిస్తుంది. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో ముత్తి తులసి దాస్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి తులసి దాస్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తులసీదాస్ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తులసి దాస్ కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డిలు చెరో 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ముదివెన్ గ్రామంలో వరికుప్పల నరసమ్మ కుటుంబాన్ని ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం ట్రస్టు ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ %ణతీ% రాజు నాయకులు పుట్టి శ్రీను గణేష్ రామచంద్రయ్య జంగయ్య రాజు పర్వతాలు కృష్ణ అంజి శ్రీకాంత్ రాజా దాసు శ్రీశైలం నరసింహ సాయి కృష్ణ నరసింహ మహేష్ రాములు అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కమ్మర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

తొలి అడుగు, చిన్న కోదూరు, ఫిబ్రవరి 12 : చిన్నకోదూరు మండల పరిధి కమ్మర్లపల్లి ప్రాథమిక పాఠశాలలోని స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఎంఈఓ గా శ్రీ క్షశ్రీ, ఎంఈఓ దివ్య, ప్రధాన ఉపాధ్యాయులుగా సాన్విశ్రీ, ఉపాధ్యాయులు శ్రీజ, దివ్య ,భార్గవి, రామ్ చరణ్, అర్జున్ ,యశ్వంత్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా డీఈవో శ్రీక్షశ్రీ మాట్లాడుతూ ఉపాధ్యాయులైన విద్యార్థులను అందరం టీచర్ అయిన తమతమ అనుభవాలను చెప్పడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ చారి, ఉపాధ్యాయులు రామకృష్ణ ,రేణుక ,దీప్తి, రేణుక మమత, విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

## వి ఎస్ యఫ్ ఆద్వర్యంలో "విద్యార్థుల భిక్షాటన"...




తొలిఅడుగు, జనగాం, ఫిబ్రవరి 12 : జనగామ జిల్లా కేంద్రంలో ఈరోజు వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వి ఎస్ యఫ్)ఆద్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్ అధ్యక్షతన విద్యార్థులకు స్కాలర్షిప్ లు విడుదల చేయాలని నల్ల రబ్బన్ చేతులకు సంకెళ్ళుగా కట్టుకొని, గాంధీ విగ్రహం ముందు వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వలసిన పెండింగ్ స్కాలర్షిప్ లు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సం,, కాలం ముగుస్తున్న ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయక పోవడం దారుణం అని, విద్యార్థి డిక్లరేషన్ లో ఎన్నో హామీలు ఇచ్చినా ఒక్క పథకం అమలు చేయలేదని, కనీసం స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని, లేకుంటే ప్రభుత్వం పై తీవ్ర నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ యఫ్ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్, ప్రవీణ్, చిన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## బాదిత కుటుంబాలను పరామర్శ: తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్



తొలి అడుగు, కల్వకుర్తి, ఫిబ్రవరి 12: కడ్తాల్ గ్రామనికి చెందిన ముత్తి తులసీదాస్ గారు మరణించిన విషయం తెలుసుకొని వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారికి ఏ ఆపద వచ్చినా మేముంటమని భరోసా కల్పించి, వారిలో మనోధైర్యాన్ని నింపి నగదు ఆర్థిక సాయంగా 3000 రూపాయలు అందజేసిన తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ అనంతరం

అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న కాలే జంగమ్మ గారిని వారి స్వగృహంలో పరామర్శించి,త్వరగా వారు కోలుకోవాలని వారిలో మనో ధైర్యన్ని నింపి వారికి 2000 రూపాయల నగదు ఆర్థిక సహాయం బ్రేడ్డు పండ్లు అందించడం జరిగింది

ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సిలువేరు మాధవులు, సభ్యులు క్యామ మహేష్ మాజీ వార్డు సభ్యులు కేశని బుచ్చయ్య ముదిరాజ్ మూడ యాదగిరి ముదిరాజ్ మాజీ వార్డు సభ్యులు రాయికంటి బిక్షపతి,మల్లయ్యగారు పాల్గొన్నారు.

## తెలంగాణ బాపు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహ కరపత్రిక విడుదల: బీసీ సంఘాల ఐక్యవేదిక

**- చెరుకు మణికంఠకు సన్మానం**




తొలి అడుగు, ఫిబ్రవరి 12: తెలంగాణ జాతిపిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశాలి ముద్దుబిడ్డ రాజకీయ దురంధరుడు అతిరథ మహారథుడు తెలంగాణకు దిక్సూచి తెలంగాణ పులిబిడ్డ నైజాం సర్కారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన యోధుడు స్ఫూర్తి ప్రదాత మహానుభావుడు స్వాతంత్ర సమరయోధుడు తొలి %ు% మలి దిశ తెలంగాణ ఉద్యమకారుడు "ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ" గారి నిలువెత్తు కాంస్య విగ్రహం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన ప్రాంతం మన ఎల్బీనగర్ లో విగ్రహావిష్కరణ కోసం బుదవారం కొత్తపేట పివిటి మార్కెట్ భవన సముదాయం యందు బొమ్మ రఘురాం నేత మరియు ఎనుగంటిరాజు,మాజీ కలెక్టర్ చిరంజీవులు మరియు ఇతర బీసీ సంఘాల కుల సంఘాల ఉద్యమకారులు, ఇతర నాయకులు %ు% సర్కార్ మణికంఠ గారు కలిసి కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ప్రత్యేక రాష్ట్రం కోసం క్రియాశీలకంగా పనిచేసి ప్రభుత్వ ఉద్యోగం 12 సంవత్సరాలు చేసి తన పోలీస్ ఆఫీసర్ ఉద్యోగానికి %ఎ=ూ% రాజీనామా చేసి సమాజంలో ఉన్నటువంటి అవినీతి అక్రమాలు అన్యాయాలు దుర్ఘటనలు చూసి చెల్లించిపోయి బాధాతప్త హృదయంతో పోరాటంతోనే అన్నిటినీ సాధించవచ్చని ఉద్యమ ఊపిరిగా బడుగు బలహీన వర్గాల కోసం మరో ఉద్యమం కొనసాగించడానికి బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు కేటాయించాలని వాటి అవకతవకలు సరిదిద్దాలని నేను ప్రత్యక్ష రాజకీయాల వైపు ముందుకు వచ్చిన సందర్భంగా ఈరోజు నాకు మన ముద్దుబిడ్డలు ఘనంగా సన్మానం చేశారు.

## మైనార్టీ జల్సా కార్యక్రమ వాల్ పోస్టర్ విడుదల చేసిన ముస్లిం పెద్దలు



తొలి అడుగు, కల్వకుర్తి, ఫిబ్రవరి 12: కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలోని బిఎన్ ఆర్ గార్డెన్లో ఈ నెల 16న మదర్సా దారుల్ ఉలుం అన్వారే ముస్తఫా ఆధ్వర్యంలో పదకొండవ వార్షికోత్సవ జల్సా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మదర్సా అధ్యక్షులు సయ్యద్ ఖలీల్ తెలిపారు. అందులో భాగంగా బుధవారం జల్సా కు సంబంధించిన వాల్ పోస్టర్లను స్థానిక మైనార్టీ నాయకులు కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మొఖస్సిరె ఖురాన్ తర్జుమానె, ఖదెరియత్, హజ్రత్ అల్లామా,మౌలాన, హాఫిజ్వాఖరి, డా? సయ్యద్ రిజ్వాన్పాష ఖాద్రిసాహెబ్,

సదర్ నషిన్ ఖురాన్ అకాడమి హైద్రాబాద్, హజ్రత్ అల్లామా, మౌలానా సయ్యద్ రవూఫ్ అలీ ఖాద్రి ముల్తాని సాహెబ్ కిబల సదర్

ముదరిస్ దారులులుమ్ అరేబియా కౌరంపేట్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 1గంటల వరకు జరిగే కార్యక్రమానికి ముస్లిం మైనార్టీ సోదరి, సోదరిమణులు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సయ్యద్ ఖలీల్ పిలుపునిచ్చారు. ఈ జల్సా మదర్సా ప్రిన్సిపల్ మౌలానా అబ్దుల్ కరీమ్, ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలొ నాయకులు మత గురువు లతిఫ్,మహబూబ్,బాబా, షరీఫ్ ,జహంగీర్,షఫీయుల్ల,అలీమ్,అబ్బు,హాఫిజ్,అహ్మ ద్, సయ్యద్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం ఫలితాలు సాధిస్తాం : ఎంఈఓ రాజేందర్




తొలిఅడుగు, జనగాం, ఫిబ్రవరి 12 : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గానుగపహాడ్ లో నిర్వహించిన జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని, రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని కోరారు. 100% ఉత్తీర్ణత లక్ష్యంగా సాగుతున్న ప్రత్యేక కార్యక్రమాన్ని ఉపాధ్యాయుల సహకారంతో విజయవంతం చేయడానికి ఉపాధ్యాయుల సంసిద్ధం కావాలన్నారు. జిల్లా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న విజయోస్తు కార్యక్రమాన్ని అమలు చేసే ప్రత్యేక ప్రణాళిక నిర్వహణపై ఈరోజు ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశంలో చర్చించినారు. విద్యార్థులకు లఘు ప్రశ్న పత్రాలను తయారు చేయడం జరిగినది. ఈ సందర్భంగా జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఇటీవల జీవశాస్త్రంలో డాక్టరేట్ పొందిన డాక్టర్.ఎర్రోజు శ్రీనివాస్ ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, జీవశాస్త్ర ఉపాధ్యాయ బృందం సన్మానించి జ్ఞాపిక అనుబహూకరించారు.

ఈ కార్యక్రమంలో మరొక ప్రధానోపాధ్యాయులు బి సుధాకర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రాణి, ఆర్పీలు టి యాదగిరి, రవికుమార్, శ్రీధర్, యాదగిరి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా భూమిని పరిశీలించిన ఎమ్మార్వో ఫర్హీన్ షేక్



తొలిఅడుగు, హత్నూర, ఫిబ్రవరి 12 : హత్నూర మండలంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి అంటూ వార్తా పత్రికల్లో ప్రచురితమైన కథనాలకు రెవెన్యూ యంత్రాంగం కదిలింది.స్థానిక రెవెన్యూ అధికారులు సదరు భూమి వద్దకు చేరుకుని పరిశీలించారు.తహసీల్దార్ ఫర్హీన్ షేక్, ఆర్,ఐ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి స్వప్న అట్టి భూమిని సందర్శించారు.కబ్జాకు గురవుతున్న భూమిని స్వాధీనం చేసుకుని అందులో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో ఫర్హీన్ షేక్ ఆర్ఐ శ్రీనివాస్ ను ఆదేశించారు.కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమించి కబ్జాకు దిగుతున్నారని ఆమె అన్నారు.ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హెచ్చరిక చేశారు.

# సంపాదకీయం

పసార మధ్యమంగా రేడియో సేవలు

ప్రపంచ రేడియో దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న నిర్వహించ బడుతుంది. రేడియో మాధ్యమ ప్రాధాన్యతను తెలియజేయడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. 1946, ఫిబ్రవరి 13న ఐక్యరాజ్యసమితి రేడియో ప్రారంభించబడింది కాబట్టి, ఆ సందర్భంగా ప్రతిఏటా ఫిబ్రవరి 13న ఈ దినోత్సవం జరుపుకునేలా జనరల్ కాన్ఫరెన్స్ 36వ సెషన్‌లో ప్రపంచ రేడియో దినోత్సవాన్ని ప్రకటించాలని బోర్డు యునెస్కోకు సిఫారసు చేసింది. ప్రపంచ రేడియో దినోత్సవాన్ని 2011 నవంబరులో యునెస్కోలోని అన్ని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ప్రకటించాయి. రేడియో అనేది విద్య స్థాయి, సామాజిక, ఆర్థిక స్థితి, లింగం వయస్సుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి చేరే మాస్ మీడియా. కాంతి వేగ పౌనఃపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయటం ద్వారా తీగల ఆధారము లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేయు ప్రక్రియను దూర శ్రవణ ప్రక్రియ అంటారు. ఇలాంటి ప్రసారాలను వినటానికి ఉపయోగించే సాధనాన్ని రేడియో అంటారు. సమాచారాల చేర వేత కోసం గతంలో చాలామంది చేసిన ప్రయోగాలన్నీ మార్కోనీ పరిశోధనలకు దోహద పడ్డాయి. బోలోనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రీగ్ అధ్వర్యంలో ఇరవయ్యేళ్ళ యువకుడు మార్కోనీ కొన్ని నెలల పాటు కృషి చేశాడు. తల్లిదండ్రులతో బాటు నివసిస్తున్న తన ఇంటి పై అంతస్తు లోనే అతని ప్రయోగశాల ఉండేది. ఒకరోజు అర్ధరాత్రి సమయంలో తల్లిని నిద్రలేపి ఓ తమాషా చూపిస్తానని పైకి తీసుకెళ్ళాడు. ఒకచోట మోర్స్ కీ 12 అడుగుల దూరంలో ఎలక్ట్రిక్ బెల్ ని అమర్చాడు. కీని నొక్కినప్పుడల్లా గంట మోగడం ప్రారంభించింది. మధ్యలో తీగలు లేకపోయినా గంట మోగటం ఆశ్చర్య పరిచింది. వైర్ లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం గొప్ప చారిత్రాత్మక సంఘటన అని చాలాకాలం తరువాత మార్కోనీ తల్లి గ్రహించ గలిగింది. మార్కొనీ క్రమంగా సంకేతాలు వెళ్ళగలిగే దూరాన్ని పెంచుతూ పోయాడు. ఓ చిన్న గుట్ట ఆవలిపైపు దాకా సంకేతాలు వెళ్ళగలిగాయి. సంకేతం ఆవలి వైపున చేరగానే దాన్ని గుర్తించానని తెలియ జేయడానికి గాను ఆయన తమ్ముడు గుట్టపై నిలబడి నాట్యం చేసేవాడు. క్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసరించేలా చేయడంలో మార్కోనీ కృతకృత్యు డయ్యాడు. 1898 వేసవిలో సముద్ర మధ్యంలో జరిగిన పడవ పందేల గురించి ఎప్పటికప్పుడు వార్తలు పంపడానికి డబ్లిన్ వార్తా పత్రిక మార్కోనీని నియమించింది. ఆయన సముద్ర తీరంలో గ్రాహకాన్ని అమర్చి, వైర్ లెస్ ప్రసారిణిని ఓ పడవలో ఉంచుకొని బయలు దేరాడు. వార్తలను వైర్ లెస్ ద్వారా సముద్ర తీరానికి పంపితే, అక్కడి నుంచి వార్తా పత్రిక కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా చేర వేశారు. వైర్ లెస్ ద్వారా పంపబడిన మొట్టమొదటి పత్రికా వార్త ఇదే. వేల్స్ రాకుమారుడు ఒకసారి విహార నౌకలో వెడుతూ వైట్ దీవుల కావల జబ్బు పడ్డాడు. కుమారుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలని విక్టోరియా రాణి సంకల్పించింది. వెంటనే మార్కోనీని అభ్యర్థించగా అతడు వైర్ లెస్ పరికరాలను నెలకొల్పి, 16 రోజుల పాటు నిర్విరామంగా వార్తలను చేరవేసే ఏర్పాటు చేశాడు. మొత్తం 150 టెలిగ్రాంలు అటూ, యిటూ ప్రసారం చేయబడ్డాయి. 1909 లో రెండు పడవలు సముద్ర మధ్యంలో ఢీ కొన్నాయి. వైర్ లెస్ ద్వారా తీరానికి సమాచారం వెంటనే అందించక పోయి ఉంటే 1700 మంది ప్రయాణీకులు మునిగిపోయే వారు. 1912 ఏప్రిల్ లో టైటానిక్ అనే ఓడ సముద్ర మధ్యంలో ఓ మంచు కొండను ఢీకొంది. ఓడ మునిగి పోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్ లెస్ ద్వారా %యాూ% సంకేతాలను అనేక సార్లు పంపించాడు. ఫలితంగా 700 మందిని రక్షించటానికి వీలైంది. 1907 లో బ్రిటిష్ నావికాదళానికి చెందిన ఓడలు ప్రపంచ పర్యటన చేస్తున్న సందర్భంగా జాతీయ గీతం వాద్యాలాపనను ఒక ఓడ నుండి మరో ఓడకి ప్రసారం చేసుకో గలిగారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సముద్ర తీరం నుంచి 30 మైళ్ల దూరంలో ఉండే యుద్ధనౌకకు వైర్ లెస్ ద్వారా మార్కోనీ సందేశం పంపించ గలిగాడు. మార్కోనీ రేడియో ప్రసారానికి సంబంధించిన పరిశోధనల్ని అవిశ్రాంతంగా కొనసాగించాడు. లిస్బన్ వద్ద సముద్ర తీరంలో వైర్ లెస్ పరికరాల్ని అమర్చి 300 మైళ్ళ దూరం దాకా సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. కొన్ని నెలల లోపే ప్రపంచంలో కెల్లా తొలి ప్రసార కేంద్రం పిట్స్‌బర్గ్‌లో స్థాపించ బడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడన్న వార్తను తొలి ప్రసారంలో ప్రకటించటంతో 1920 నవంబరు 2 వ తేదీన కార్యక్రమాలు ప్రారంభ మైనాయి. 1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు. 1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి. సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిస్టర్ 1948 లో తయారు చేసింది. బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న ప్రారంభమైన బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది. ఆకాశవాణి ప్రపంచములోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయము కొత్త ఢిల్లీ లోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్ లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ ఆధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి యొక్క విభాగము. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. దేశాభివృద్ధిలో ప్రభుత్వాధీంలో ఉన్న రేడియో, అన్ని రంగాలలోను సమాచారాన్ని ఇస్తూ దేశ సమగ్రతకూ, అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతోంది. ఆల్ ఇండియా రేడియో సేవలు దేశ వ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92%, మొత్తం జనాభాలో 99.19%కి చేరుకుంటున్నది. 23 భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగు తున్నాయి.

# వినూత్నంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన దాసరి శ్యామ్ చంద్ర శేషు

**- కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి**



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 12 : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాస పురంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు వినూత్నమైన ప్రసారాన్ని నిర్వహించారు. ఈనెల 27వ తేదీన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి తరుపున పోటీ చేస్తున్న, పారాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని, నీ మొదటి ప్రాధాన్యత ఒదులు వెయ్యాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా యువకులు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు ను కొన్ని ప్రశ్నలు అడగగా వారికి సమాధానాలు ఇస్తూ వారితో కలిసి కాసేపు షటిల్ ఆడుతూ వినూత్నమైన రీతిలో ప్రసారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే నారా లోకేష్ నాయకత్వంలో మెగా డిఎస్సి నిర్వహణ ఉంటుందని దానితోపాటు ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో చంద్రబాబు నాయుడు విజయంతో ఈ రాష్ట్రానికి ఐదు లక్షల కోట్లు పెట్టుబడులను తీసుకురావడంతో పాటు 4,70,000 ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టారని తెలియజేశారు. అదేవిధంగా పారాబత్తుల రాజశేఖర్ ని గెలిపిస్తే ప్రభుత్వం తరఫున ప్రతినిధిగా పనిచేస్తూ ఈ ప్రాంతంలో ఉన్న యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముఖ్య భూమిక పోషించేందుకు అవకాశం ఉంటుందని అందుచేత మీరు తప్పక మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటును ఏరా బతుకుల రాజశేఖర్ కి వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రసారంలో మండల తెలుగు రైతు అధ్యక్షుడు ఎలుకే వరప్రసాద్ క్లస్టర్ ఇన్చార్జి కంచర్ల గణేష్, గుప్త బూత్ కన్వీనర్లు తాళ్లూరి వెంకటేశ్వరరావు, రాగానే శ్రీనివాసరావు, జనసేన దశెల్లి సుబ్బారావు దేవి వరప్రసాద్ బుడిగిన అయ్యప్ప సుబ్బారావు చైతన్య నరేష్ ప్రేమ్ కుమార్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# హెూమ్ లోన్ తీసుకుంటున్నారా?



తొలి అడుగు, : మీరు కూడా ఇల్లు కొనడానికి లేదా వస్తువులు కొనడానికి మొదటిసారి గృహ రుణం తీసుకోవాలని ఆలోచిస్తుంటే, మీరు దాని గురించి ప్రతిదీ అర్థం చేసుకోవాలి. మీరు గృహ రుణం తీసుకునే సమయంలో ఎక్కువ కాలం ఈఎంఐలతో కొనసాగకూడదనుకుంటే, గృహ రుణం తీసుకునే ముందు మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. తద్వారా మీరు రుణాన్ని సులభంగా తిరిగి చెల్లించవచ్చు. అధిక ఈఎంఐ భారాన్ని మోయాల్సిన అవసరం లేదు. గృహ రుణం తీసుకునేటప్పుడు ముందుగా మీ ఈఎంఐ ని లెక్కించండి. లోన్ మొత్తం, వడ్డీ రేటు, లోన్ కాలపరిమితి ఆధారంగా మీరు ముందుగానే ఈఎంఐని అంచనా వేయవచ్చు. చాలా బ్యాంకులు ఇప్పటికే మీకు ఈఎంఐ వివరాలను అందిస్తాయి. మీ నెలవారీ వాయిదాలు ఎంత అవుతాయో మీరు సులభంగా తెలుసుకోవచ్చు. ఇది మీ బడ్జెట్‌కు సరిపోతుందో లేదో నిర్ణయించుకోవడానికి ఇది మీకు సహాయపడుతుంది. రుణంలో ప్రధాన సమస్య వడ్డీ రేటు. ఇది మీ ఈఎంఐ ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి గృహ రుణం తీసుకునే ముందు, వివిధ బ్యాంకుల వడ్డీ రేట్ల గురించి తెలుసుకోండి. అలాగే ఏ బ్యాంకు మీకు తక్కువ వడ్డీ రేటు ఇస్తుందో నిర్ధారించుకోండి. తద్వారా మీ ఈఎంఐ తగ్గుతుంది. రుణ వ్యవధి ఎక్కువైతే ఈఎంఐ తక్కువగా ఉంటుంది. కానీ వడ్డీ ఎక్కువగా ఉంటుంది. అందుకే మీ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రుణ వ్యవధిని ఎంచుకోండి. స్వల్పకాలిక రుణాలపై వడ్డీ రేటు తక్కువగా ఉంటుంది కానీ ఈఎంఐ ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక రుణాలపై ఈఎంఐ తక్కువగా ఉంటుంది. కానీ మీరు ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. గృహ రుణం తీసుకునే ముందు మీ నెలవారీ ఆదాయం, ఖర్చులను సరిగ్గా అంచనా వేయండి. లోన్ ఈఎంఐ చెల్లించిన తర్వాత కూడా, పొదుపు కోసం మీ దగ్గర తగినంత డబ్బు ఉందని నిర్ధారించుకోండి. అధిక ఖర్చుల కారణంగా ఈఎంఐ లు చెల్లించడం కష్టం కావచ్చు. ఇది ఆర్థిక ఒత్తిడిని పెంచుతుంది. చాలా బ్యాంకులు మీ గృహ రుణానికి ముందస్తు చెల్లింపు చేసే అవకాశాన్ని మీకు అందిస్తాయి. మీరు ప్రారంభంలో మంచి మొత్తాన్ని చెల్లిస్తే మీ రుణం తగ్గుతుంది. మీ ఈఎంఐ కూడా తక్కువగా ఉంటుంది. గృహ రుణం తీసుకునేటప్పుడు, వడ్డీ రేటును మాత్రమే కాకుండా, బ్యాంకు విధించే ఇతర ఛార్జీలను కూడా గుర్తుంచుకోండి. మీరు రుణాన్ని ముందుగానే చెల్లించాలనుకుంటే, తర్వాత ఊహించని ఖర్చులను ఎదుర్కోవాల్సిన అవసరం లేకుండా జరిమానాల గురించి తెలుసుకోండి. కొన్ని బ్యాంకులు గృహ రుణాలతో పాటు బీమా పథకాలను కూడా అందిస్తాయి. ఇవి రుణం తిరిగి చెల్లించే సమయంలో ఏవైనా ఊహించని సంఘటనల నుండి రక్షణ కల్పిస్తాయి. కానీ బీమా నిబంధనలు, ఛార్జీలను తెలుసుకోవడం ముఖ్యం. గృహ రుణం తీసుకునేటప్పుడు, మీ ఆరోగ్యం, పిల్లల చదువు లేదా ఇతర అవసరాలకు తగినంత డబ్బు మీ వద్ద ఉందని నిర్ధారించుకోండి.

# దలాల్ స్ట్రీట్‌కు ట్రంప్ టారిఫ్ సెగ

తొలి అడుగు, ముంబయి : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజా టారిఫ్ హెచ్చరికలు భారత మార్కెట్లను మరింత ఒత్తిడికి గురి చేశాయి. దీనికి తోడు ఎఫ్ఐఐలు తరలిపోవడం, రూపాయిపై ఒత్తిడి నేపథ్యంలో సోమవారం బీఎస్ఈ సెన్సెక్స్ 548 పాయింట్లు లేదా 0.70 శాతం క్షీణించి 77,312కు పరిమితమయ్యింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 178 పాయింట్లు లేదా 0.76 శాతం కోల్పోయి 23,382 వద్ద ముగిసింది. దీంతో వరుసగా నాలుగో సెషన్‌లోనూ దలాల్ స్ట్రీట్ నష్టాలు చవి చూసినట్లయ్యింది. మోడీ సర్కార్ ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్, ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు మార్కెట్లలో విశ్వాసాన్ని నింపలేకపోవడం విశేషం. సోమవారం సెషన్‌లో బ్లూ చిప్ స్టాక్స్ బ్యాంకింగ్, మెటల్, ఆయిల్ షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. 'అమెరికా టారిఫ్ ముప్పు ఇన్వెస్టర్లు, మార్కెట్ల సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. రిస్క్ అసెట్స్‌లో పెట్టుబడులు పెట్టడం కంటే సురక్షిత పెట్టుబడి మార్గం బంగారంలో పెట్టుబడులకు ఇన్వెస్టర్లు ప్రాధాన్యం ఇస్తున్నారు' అని జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ పేర్కొన్నారు. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6 లక్షల కోట్లు ఆవిరి కావడంతో రూ.418 లక్షల కోట్ల వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జొమాటో, టైటాన్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు అధిక నష్టాలు చవి చూశాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీంద్రా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. దేశీయ మార్కెట్‌లో విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. అమెరికన్ డాలర్ బలపడడం, అక్కడి పదేండ్ల బాండ్ల రాబడులు 4.4 శాతం పైనే ఉండటంతో ఎఫ్ఐఐలు తరలిపోతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.

## మిక్స్‌డ్ వెజిటేబుల్ పకోడీ..



**తొలిఅడుగు, ఆరోగ్యం :** మిక్స్‌డ్ వెజిటేబుల్స్‌తో చేసే ఈ పకోడీ చాలా రుచిగా ఉంటుంది. కూరగాయలు ఉంటాయి కాబట్టి వీటిని తినడం వల్ల ఆరోగ్యానికి కూడా మంచిదే. వెజిటేబుల్స్ అంటే ఇష్టం లేని పిల్లలకు ఇలా చేసి పెట్టవచ్చు. దీని వల్ల పోషకాలు కూడా అందుతాయి. పకోడీలకు ఎంతో మంది ఫ్యాన్స్ ఉన్నారు. సాయంత్రం అయ్యిందంటే స్నాక్స్ రూపంలో పకోడీలు కడుపులోకి వెళ్తూ ఉంటాయి. పకోడీల్లో చాల రకాలు చూశాము. కానీ అన్ని కూరగాయలు కలిపి చేసే పకోడీ ఎప్పుడైనా మీరు రుచి చూశారా.. ఇది చాలా రుచిగా ఉండటమే కాకుండా ఎంతో అన్ని కూరగాయలు తిన్నట్టు ఉంటుంది. మీ పిల్లలు కూడా ఇష్టపడతారు. మరి మిక్స్‌డ్ వెజిటేబుల్ పకోడీ ఎలా తయారు చేస్తారు. కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. చాలా తక్కువ సమయంలో ఈ పకోడీ తయారు చేసుకోవచ్చు. ఎప్పుడైనా కూరగాయలు ఉన్నప్పుడు ఇలా పకోడీ చేసుకోవచ్చు.

మిక్స్‌డ్ వెజిటేబుల్ పకోడీకి కావాల్సిన పదార్థాలు: క్యాప్సికం, క్యారెట్, క్యాబేజీ, ఉల్లిపాయ, పచ్చి మిర్చి, పాలకూర, అల్లం ముక్కలు, గరం మసాలా, వాము, జీలకర్ర, కొత్తిమీర, కారం, పసుపు, ఉప్పు, శనగ పిండి, బియ్యం పిండి, ఆయిల్.

మిక్స్‌డ్ వెజిటేబుల్ పకోడీ తయారీ విధానం: ముందుగా అన్నీ కలిపేందుకు వీలుగా ఉండే ఓ గిన్నె తీసుకోండి. ఇందులో శనగ పిండి, బియ్యం పిండి, సాల్ట్ కొద్దిగా వేసి కలకండి. ఆ తర్వాత ఇందులో సన్నగా తరిగి పెట్టిన క్యాప్సికం, క్యారెట్, క్యాబేజీ, ఉల్లిపాయ, పచ్చి మిర్చి, పాలకూర, అల్లం ముక్కలు, గరం మసాలా, కారం, పసుపు, జీలకర్ర, కొద్దిగా వాము, కొత్తిమీర వేసి వాటర్ సరిపడా వేసి బాగా మిక్స్ చేసుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద డీప్ ఫ్రైకి సరిపడా ఆయిల్ పెట్టాలి. ఆయిల్ వేడెక్కగానే ముందుగా కలుపుకున్న మిశ్రమాన్ని పకోడీల మాదిరగా వేసుకోవాలి. రెండు వైపులా ఎర్రగా వేయించుకున్నాక టిష్యూ పేపర్‌లోకి తీసుకోవాలి. ఎక్స్‌ట్రా ఉన్న ఆయిల్ టిష్యూ పేపర్ పీల్చుకుంటుంది. అంతే ఎంతో రుచిగా, క్రిస్పీగా ఉండే మిక్స్‌డ్ వెజిటేబుల్ పకోడీ సిద్ధం. దీన్ని పుదీనా చట్నీ, టమాటా సాస్ లేదా నేరుగా తిన్నా ఎంతో రుచిగా ఉంటాయి.

## రోజంతా ఖాళీగా ఉంటే ఇన్ని లాభాలా?



**తొలిఅడుగు, ఆరోగ్యం :** ఏమీ చేయబుద్ధి కావట్లేదా? రోజంతా బద్దకంగా ఉంటున్నారా? ఏ పని చేయలేకపోవడం వల్ల మిమ్మల్ని మీరు నిందించుకుంటున్నారా.. అయితే ఈ వార్త మీకోసమే. మీరు ఆరోగ్యంగా ఉండాలంటే బద్దకం మంచిదే అంటున్నారు వైద్య నిపుణులు. అందుకే ఏడాదిలో ఓ రోజు లేజీడేని కూడా జరుపుకుంటుంటారు. అంతా ఎవరి పనుల్లో వారు బిజీగా ఉంటేంటే మీరు మాత్రం దుప్పటి కప్పుకుని సోఫా మీద ముసుగేశారా. ఏం పర్లేదు. పొద్దున్న లేస్తే ఆ రోజంతా యాక్టివ్ గా ఉండేందుకు ఇలా ఉండాలి.. అది చేయాలి అని చెప్పేవారే. కానీ ఓ రోజు మీకోసం మీకు నచ్చినట్టు గడపండి. మీకేం చేయాలనిపిస్తే మరో ఆలోచన లేకుండా చేసేయండి. ఒక రోజు మీ బ్రెయిన్ చెప్పినట్టు వింటే తప్పు లేదంటున్నారు మానసిన నిపుణులు. నిజం చెప్పాలంటే ఉరుకులు పరుగుల జీవితంలో విశ్రాంతి తీసుకోవడం కూడా ఓ అచీవ్ మెంట్ గానే మారిపోయింది. మీకెప్పుడైనా ఎక్కువ సమయం పనిచేసినందుకు అపరాధ భావన కలిగిందా.. లేదు కదా. ఇది కూడా అలాగే. ఓసారి ఎక్కువ సమయం విశ్రాంతి తీసుకోవడంలో తప్పేం లేదు. ఇది మీ బ్రెయిన్ కు ఓ చిన్నపాటి కానుక లాంటిదట.

కాలంతో పరిగెత్తకండి.. నిత్యం సోషల్ మీడియాలో ఉండేవారి మెదడు నిరంతరం ఆ కంటెంట్ ను తీసుకునేందుకు పోరాడుతూనే ఉంటుంది. హార్మోన్లు ఒత్తిడికి గురవుతాయి. వారిలో శ్రద్ధ, క్రియేటివిటీ తగ్గిపోతుంటాయి. దీనికి బదులు ఏ పనీ చేయకుండా ఓరోజు ఖాళీగా ఉండేందుకు ప్రయత్నించాలట. ఎలాగైతే వారంలో ఒకరోజు ఉపవాసం చేసి జీర్ణవ్యవస్థకు రెస్ట్ ఇస్తామో.. ఇది బ్రెయిన్ యాక్టివిటీకి రెస్ట్ ఇవ్వడంలా అన్నమాట.

సమస్యలకు సొల్యూషన్ దొరుకుతుంది.. మనకు ఈ విషయం కొత్తగా అనిపించొచ్చు. కానీ ఇటాలియన్లు ఈ పద్దతిని ఎప్పటినుంచో ఫాలో అవుతున్నారు. ఏమీ చేయకుండా ఉండి చూడు అందులో ఉన్న ఆనందం తెలుస్తుంది అంటున్నారు. ఇలా ఉండటం వల్ల అది మీ మానసిక ఆరోగ్యాన్ని ఎంతో మెరుగు చేస్తుందట. అస్తవ్యస్తంగా ఉండే మీ ఆలోచనా తీరుకు ఓ స్థిరత్వం ఏర్పడుతుంది. కొత్త కొత్త ఐడియాలు మీ బుర్రలోకి వస్తాయి. మీరు ఎంతో కాలం నుంచి ఇబ్బంది పడుతున్న ఓ సమస్య విషయంలో ఉన్నట్టుండి పరిష్కారం దొరుకుతుంది. ఎక్కువగా ఆలోచించకుండా అలా కూర్చుని ఉండగలిగితే అది మీ మనసుకు, శరీరానికి విశ్రాంతి కలిగిస్తుంది.

కొత్త ఉత్సాహం మీ సొంతం.. మీరు రెస్ట్ మోడ్ లో ఉంటూ కూడా ఆఫీసులో పనిగురించో, మీరంటే పడని వారి గురించో దీర్ఘాలోచనలో మునిగిపోతే ఆ టెక్నిక్ పనిచేయదు. మీ ఫోన్ లో ముందుగా నోటిఫికేషన్ టోన్ ను ఆపేయండి. అలారం, ఈ మెయిల్స్ లేకుండా చూసుకోండి. నిర్మలంగా ఉండే ఆకాశం వైపు కాసేపు చూడండి. ఇలా మీ మనసును శాంతింపజేస్తే మీరు ఊహించనంత ఉత్సాహంతో మరుసటి రోజు కోసం సిద్ధమవుతారని మానసిక నిపుణులు చెప్తున్నారు. ఇదే క్రమంలో బద్ధకాన్ని అలవాటుగా మార్చుకోకూడదని హెచ్చరిస్తున్నారు. బద్ధకం అనేది రీఫ్రెష్ మెంట్ కోసమే తప్ప పని చేయకుండా తప్పించుకోవడానికి కాదంటున్నారు వైద్యులు.

## కొలెస్ట్రాల్ సమస్యకు చెక్‌పెట్టే దివ్యౌషధం..



**తొలిఅడుగు, ఆరోగ్యం :** మెరుగైన ఆరోగ్యానికి కూరగాయలు, ఆకు కూరలతో పాటు పండ్లు కూడా కీలక ప్రాత పోషిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్లలు, మినరల్స్ ఇతర పోషకాలు అందుతాయి.. అయితే కూరగాయలలో ఒకటైన బెండకాయ గురించి తప్పక తెలుసుకోవాలి..ఎందుకంటే.. ఇందులో బోలెడు ఔషధ గుణాలు నిండివున్నాయి. దీంతో డయాబెటిస్, క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా సహాయపడుతుంది. ఆయుర్వేదం ప్రకారం బెండకాయ జీర్ణక్రియకు సహాయపడుతుంది. శరీరంలో వేడిని తగ్గిస్తుంది. బెండకాయలో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ మన జీర్ణవ్యవస్థ సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. బెండకాయలోని పోషకాలు కొలెస్ట్రాల్, బిపిని నియంత్రించడంలో మేలు చేస్తుంది. బెండకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ప్రతిరోజూ బెండకాయ తినడం వల్ల బరువు తగ్గడానికి చాలా సహాయపడుతుంది. బెండకాయల్లో ఖనిజాలు, విటమిన్స్ ఎక్కువగా ఉంటాయి. బెండకాయలు తీసుకోవడం వలన రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అలాగే ఇందులో ఉండే ఫోలేట్ కూడా హెల్త్ కి చాలా మంచిది. బెండకాయలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. విటమిన్స్, మినరల్స్ కూడా ఇందులో ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గించడానికి బెండకాయ హెల్ప్ చేస్తుంది. బెండకాయలలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. బెండకాయలు రోగనిరోధక శక్తిని పెంచడానికి అద్భుతంగా పనిచేస్తాయి. బెండకాయలను రెగ్యులర్‌గా తీసుకుంటే ఇమ్యూనిటీ పెరిగి అనేక రకాల ఇన్ఫెక్షన్స్‌కి దూరంగా ఉండొచ్చు. ముఖ్యంగా బెండకాయలు చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తాయి. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హృదయ సంబంధ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుతుంది. డయాబెటిస్ రాకుండా కాపాడుతుంది. బెండకాయల్లో ఉండే జిగురు కారణంగా తిన్న వెంటనే కడుపు నిండినట్లు అనిపిస్తుంది. బెండకాయలు తీసుకోవడం వల్ల హైడ్రేట్‌గా ఉండొచ్చు. బెండకాయల్లో విటమిన్ కె ఉంటుంది. ఇది ఎముకలు బలంగా మారడానికి సహాయపడుతుంది. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్య రాకుండా కాపాడుతుంది. బెండకాయ ఆరోగ్యానికే కాదు, అందానికి కూడా చాలా ఉపయోగపడుతుంది. వీటిని ప్రతిరోజూ తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. బెండకాయ తినడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. చర్మం అందంగా కనిపిస్తుంది. బెండకాయ తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. బెండకాయల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. మిమ్మల్ని యవ్వనంగా ఉంచుతాయి..

## బియ్యం కడిగిన నీళ్లతో ఆరోగ్యం..



**తొలిఅడుగు, ఆరోగ్యం :** ఈ మధ్య కాలంలో ఎక్కువగా బియ్యం కడిగిన నీళ్ల గురించి చాలానే వినిపిస్తున్నాయి. కొంత మంది వాటిని ఫాలో చేస్తే.. మరి కొంత మంది అస్సలు పట్టించుకోరు. కానీ బియ్యం కడిగిన నీళ్లతో ఉండే ఉపయోగాలు అన్నీ ఇన్నీ కావని ఆరోగ్య నిపుణులే స్వయంగా చెబుతున్నారు. ముఖ్యంగా కొరియన్స్ బియ్యం కడిగిన నీటిని ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. అందుకే వారు అంత ఫిట్‌గా, అందంగా కనిపించడానికి ఈ వాటర్ కూడా కారణమని. ఈ మధ్య కాలంలో ఎక్కువగా బియ్యం కడిగిన నీళ్ల గురించి చాలానే వినిపిస్తున్నాయి. కొంత మంది వాటిని ఫాలో చేస్తే.. మరి కొంత మంది అస్సలు పట్టించుకోరు. కానీ బియ్యం కడిగిన నీళ్లతో ఉండే ఉపయోగాలు అన్నీ ఇన్నీ కావని ఆరోగ్య నిపుణులే స్వయంగా చెబుతున్నారు. ముఖ్యంగా కొరియన్స్ బియ్యం కడిగిన నీటిని ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. అందుకే వారు అంత ఫిట్‌గా, అందంగా కనిపించడానికి ఈ వాటర్ కూడా కారణమని చెబుతూ ఉంటారు. ఇప్పటికే అందుకు సంబంధించిన వీడియోలు కూడా చూశాం. అయితే వీటిని ఎలా వాడాలో చాలా మందికి తెలీదు. మనం ఏదో ఒక పూట అన్నాన్ని తీసుకుంటూ ఉంటాం. ఎవరైనా సరే బియ్యాన్ని కడిగే అన్నాన్ని వండుతారు. ఎందుకంటే వీటిపై ఏదైనా దస్ట్ వంటివి ఉంటే పోతుందని. కానీ బియ్యం కడిగిన నీటిలోనే అసలైన ప్రయోజనాలు ఉన్నాయట. అది తెలీక మనం నీళ్లను పారబోతూ ఉంటాం. ఇకపై అలా చేయ్యకండి. డ్రింక్ మాదిరి.. చాలా మంది ఈ నీళ్లను పడేస్తూ ఉంటారు. కానీ ఈ నీళ్లలో నిమ్మరసం, తేనె కలిపి తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. శరీరం కోల్పోయిన మినరల్స్, ఎలక్ట్రోలైట్లను తిరిగి లభిస్తాయి. వెయిట్ లాస్: వెయిట్ లాస్ అవ్వాలని చాలా మంది ఈ మధ్య కష్ట పడుతూ ఉంటున్నారు. అలాంటి వారు ఈ నీటిని తాగడం వల్ల మరింత బెనిఫిట్. ఎందుకంటే ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చూస్తుంది. శరీరంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ కూడా కరుగుతుంది. ఫలితంగా బరువు తగ్గుతారు. జుట్టు ఆరోగ్యం: బియ్యం కడిగిన నీటితో జుట్టును కడగటం వల్ల జుట్టు ఆరోగ్యం కూడా పెరుగుతుంది. తల స్నానం చేసిన తర్వాత బియ్యం కడిగిన నీటిని తలపై నుంచి వేసుకోవాలి. ఇలా చేస్తే జుట్టు బలంగా ఉంటుంది. అందం పెరుగుతుంది:ఈ నీటిని తాగడం వల్ల కూడా అందం పెరుగుతుంది. అంతేకాకుండా ఈ నీటితో ముఖాన్ని తరచూ కడుగుతూ ఉంటే చర్మ కాంతివంతం అవుతుంది. చర్మంపై ఉండే దుమ్ము, ధూళి పోతుంది. ఇలా ఇంకా చాలా ప్రయోజనాలే ఉన్నాయి.

# హ్యాట్రిక్‌పై కన్నేసిన బ్యూటీ



తొలిఅడుగు, సినిమా : నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది. స్టార్ హీరోలందరూ ఆమెతో సినిమా చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇక ఇటీవల 'పుష్ప 2' మూవీతో బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్ అందుకుంది ఈ బ్యూటీ. గత ఏడాది 'యానిమల్' మూవీలో రణ్‌బీర్ కపూర్ సరసన హీరోయిన్‌గా రష్మిక నటించగా, ఆ మూవీ కూడా బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఇలా ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర బ్యాక్ టు బ్యాక్ రెండు బ్లాక్‌బస్టర్స్ అందుకున్న రష్మిక, ఇప్పుడు హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్ హీరోగా తెరకెక్కిన హిస్టారికల్ చిత్రం 'ఛావా' ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సినిమాలో విక్కీ కౌశల్ ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రలో నటిస్తుండగా, రష్మిక మహారాణి యేసు భాయి పాత్రలో నటిస్తోంది. ఈ సినిమాపై బాలీవుడ్ వర్గాల్లో భారీ అంచనాలున్నాయి. దీంతో ఈ సినిమాతో రష్మిక ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర హ్యాట్రిక్ విజయాన్ని అందుకోవడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# తెనాలి రామకృష్ణగా నాగచైతన్య..?



తొలిఅడుగు, సినిమా : శ్రీకృష్ణదేవరాయలుగా ఎన్టీఆర్ నటించినా, ఏఎన్ఆర్ తన నటనా నైపుణ్యంతో అదరగొట్టి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. తండేల్ తో బ్లాక్ బస్టర్ కొట్టిన నాగ చైతన్య త్వరలో తెనాలి రామకృష్ణగా అలరించబోతున్నట్లు తెలుస్తుంది. దివంగత అక్కినేని నాగేశ్వరరావు పోషించిన పాత్రల్లో తెనాలి రామకృష్ణ చాలా ముఖ్యమైనది. శ్రీకృష్ణదేవరాయలుగా ఎన్టీఆర్ నటించినా, ఏఎన్ఆర్ తన నటనా నైపుణ్యంతో అదరగొట్టి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. రామలింగడు ఎలా ఉంటాడో అనేది పుస్తకాల కంటే ఎక్కువగా ఏఎన్ఆర్ రూపంలోనే ప్రేక్షకుల మనసుల్లో ముద్రపడ్డాడు. అప్పటి నుంచి ఈ పాత్రను మరొకరు పూర్తి స్థాయిలో పోషించలేకపోయారు. ఇప్పుడు తెనాలి రామకృష్ణ కథ మరోసారి తెరపై రాబోతుందన్న వార్త సినీ అభిమానులను ఆశ్చర్యపరిచింది. తండేల్ సక్సెస్ మీట్‌లో దర్శకుడు చందూ మొండేటి మాట్లాడుతూ.. త్వరలో ఓ చారిత్రాత్మక చిత్రం తెరకెక్కించనున్నట్లు వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే మొదలైందని, ఇప్పటి ప్రేక్షకులకు తెనాలి రామకృష్ణ కథను ఎలా చెప్పాలనే దానిపై ప్రత్యేకంగా పరిశోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన బ్యానర్, బడ్జెట్ వంటి వివరాలు ఇంకా వెల్లడించకపోయినా, నాగచైతన్య తెనాలి రామకృష్ణగా కనిపించనున్నాడా? అన్న ప్రశ్న ఫిల్మ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయింది. నాగార్జునకు అన్నమయ్య, శ్రీరామదాసు, షిరిడి సాయి వంటి బయోపిక్‌లతో మంచి గుర్తింపు వచ్చినట్టు, నాగచైతన్యకు ఈ సినిమా కెరీర్‌లో ఓ క్లాసిక్‌గా మిగిలిపోతుందని అభిమానులు భావిస్తున్నారు. ఇప్పుడు తెనాలి రామకృష్ణ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# గణితంలో నేను చాలా వీక్



తొలిఅడుగు, సినిమా : బాలీవుడ్ ప్రముఖ నటి దీపికా పదుకొణే 'పరీక్షా పే చర్చ' కా ర్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె విద్యార్థులతో తన స్కూలు జీవితాన్ని పంచుకున్నారు. అంతేకాక ఆమె 'మెంటల్ హెల్త్'కు సంబంధించిన విషయాలను వారితో పంచుకున్నారు. చిన్నప్పుడు తాను చాలా అల్లరి పిల్లనని పేర్కొన్నారు. ఒ క సోఫా మీది నుంచి మరొక సోఫా మీదకు గెంతుతుండే దానిని తెలిపారు.అప్పుడప్పుడు చాలా టెన్షన్‌కు గురయ్యేదానినని అన్నారు. తాను గణితంలో చాలా వీక్ అని పేర్కొన్నారు. నేటికీ తాను గణితంలో వీక్ అని పేర్కొన్నారు. ప్రధాని మోడీ తన పుస్తకం 'ఎగ్జామ్ వారియర్స్'(2018)లో రాసిన 'అణచివేతను వ్యక్తీకరించండి' (ఎక్స్‌ప్రెషన్ ఓవర్ సప్రెషన్)ను దీపికా పదుకొణే మె చ్చుకున్నారు.'కనుక మీరు ఎల్లప్పుడూ మీ స్నేహితులు, కుటుంబం, తల్లిదండ్రులు, టీచర్లతో మిమ్మల్ని మీరు వ్యక్తపరుచుకోండి' అని దీపి కా తెలిపారు. 'ఈ అవకాశాన్ని, వేదికను కల్పించిన ప్రధానికి నా కృతజ్ఞతలు. మీరు ఎగ్జామ్ వారియర్స్‌గా మారండి, వర్రీయర్స్‌గా కాదు. మీకంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను. అంతేకాదు కావల్సిన విశ్రాంతి కూడా తీసుకోమని కోరుతున్నాను' అని దీపికా తన భావా లు పంచుకున్నారు. ఇదిలావుండగా ప్రధాని నరేంద్ర మోడీ ఆమె అభిప్రాయాలను ప్రశంసించారు. అంతేకాదు తన విద్యార్థి జీవితాన్ని చర్చిస్తున్న దీపికా పదుకొణే క్లిప్‌ను కూడా ప్రధాని తన అధికారిక 'ఎక్స్' పేజీలో షేర్ చేశారు. కాగా దీపికా పదుకొణే కూడా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ప్రధాని మోడీని మెచ్చుకున్నారు. "పరీక్ష పే చర్చ' తాజా

# టైటిల్ అదేనా..? రాజమౌళి ఫిక్స్ చేశాడా..?







తొలిఅడుగు, సినిమా : సూపర్ స్టార్ మహేష్ బాబు – రాజమౌళి కలయికలో ఓ భారీ మూవీ తెరకెక్కబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రకటన వచ్చిన దగ్గరి నుండి అభిమానుల్లో , సినీ లవర్స్ లలో అంచనాలు తారాస్థాయికి వెళ్లాయి. మామూలుగానే రాజమౌళి సినిమా అంటేనే అంచనాలు ఓ రేంజ్ లో ఉంటాయి..అలాంటిది సూపర్ స్టార్ మహేష్ తో సినిమా చేస్తున్నాడంటే..ఇక ఆ అంచనాలకు అడ్డు అనేది ఉండదు. ప్రతిదీ ఓ సంచలనమే..ప్రస్తుతం ఈ చిత్రానికి సంబదించిన టైటిల్స్ ఇవే అంటూ రెండు టైటిల్స్ మీడియా లో వైరల్ అవుతున్నాయి. వాటిలో 'గరుడ' 'మహారాజ్' అనే టైటిల్స్ ను ఫిక్స్ చేసినట్లు చెపుతున్నారు. అయితే రాజమౌళి ఇందులో 'మహారాజ్' అనే టైటిల్ పై ఆసక్తిని చూపిస్తున్నట్టు వినికిడి. ఈ సినిమా స్టోరీకి సరిగ్గా సెట్ అవుతుందని ఆయన భావిస్తున్నారట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందని అంటున్నారు. ప్రస్తుతం హైదరాబాద్లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో ఈ మూవీకి సంబంధించిన పలు కీలక సన్నివేశాలను షూట్ చేసారు. త్వరలోనే ఈ మూవీ సెకండ్ షెడ్యూల్ మొదలు కానుంది. కాగా ఈ సినిమా కథాంశం బ్రిటిష్ – దక్షిణాఫ్రికా నవల రచయిత విల్బర్ ఎడిసన్ స్మిత్ రచనల నుంచి ప్రేరణ పొందిందని టాక్ అలాగే స్టోరీ మొత్తం ఆఫ్రికా అడవులలో ఉంటుందని తెలుస్తుంది.

# సౌత్ బెస్ట్ వెబ్ సిరీస్ సీక్వెల్ !

తొలిఅడుగు, సినిమా : : ఇప్పుడు సినిమాల్లో క్వాలిటీ కంటెంట్, భారీతనం, బిజినెస్, కలెక్షన్స్.. ఈ కోణంలో చూస్తే బాలీవుడ్ మీద సౌత్ సినిమానే స్పష్టమైన ఆధిక్యం సాధిస్తున్న మాట వాస్తవం. ఒకప్పుడు బాలీవుడ్ ముందు చిన్నవిగా కనిపించిన సౌత్ ఫిలిం ఇండస్ట్రీస్ దాన్ని దాటి ముందుకు వెళ్లిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు సినిమా రేంజే మారిపోయింది.ఐతే వెబ్ సిరీస్‌ల విషయానికి వస్తే మాత్రం బాలీవుడ్‌దే ఆధిపత్యం అనడంలో సందేహం లేదు. ఫ్యామిలీ మ్యాన్ సహా ఎన్నో టాప్ వెబ్ సిరీస్‌లు వచ్చాయి బాలీవుడ్ నుంచి. సౌత్ ఇండస్ట్రీ వెబ్ కంటెంట్ మీద పెద్దగా దృష్టిసారించకపోవడంతో ఇంకా అందులో కంటెంట్ స్థాయి పెరగట్లేదు. కానీ కొన్ని ఒరిజినల్స్ మాత్రం బాలీవుడ్‌కు దీటుగా నిలిచాయి. విమర్శకుల ప్రశంసలు పొందడంతో పాటు ప్రేక్షకాదరణనూ దక్కించుకున్నాయి. అలాంటి సిరీస్‌ల్లో ముందు వరుసలో నిలుస్తుంది.. సుడల్. 'విక్రమ్ వేద' దర్శకులు పుష్కర్–గాయత్రి అమేజాన్ కోసం క్రియేట్ చేసిన సిరీస్ ఇది. 2022లో రిలీజైన ఈ తమిళ సిరీస్ అదిరిపోయే రెస్పాన్స్ తెచ్చుకుంది. కంటెంట్ పరంగా సౌత్ నుంచి వచ్చిన బెస్ట్ సిరీస్ ఇదని చెప్పొచ్చు. ఇండియాలో మోస్ట్ వ్యూడ్ ఒరిజినల్స్‌లోనూ ఒకటిగా నిలిచింది. ఇప్పుడీ సిరీస్‌కు రెండో సీజన్ రెడీ అయింది. ఈ నెల 28 నుంచి ఇది ప్రైమ్‌లో స్ట్రీమ్ కానుంది. పుష్కర్–గాయత్రిలే దీన్నీ క్రియేట్ చేశారు. తొలి సీజన్లో ముఖ్య పాత్రలు పోషించిన ఐశ్వర్యా రాజేష్–కదిర్ ఇందులోనూ లీడ్ రోల్స్ చేశారు. శ్రియా రెడ్డి కూడా ఇందులో కొనసాగనుంది. షాకింగ్ ట్విస్టులు, ఉత్కంఠభరిత కథనంతో తొలి



# బుమ్రా ఫిట్‌గా ఉన్నా..
# ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పించిన బీసీసీఐ..



తొలిఅడుగు, : ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు, టీమిండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. డాషింగ్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా వన్డే టీం ఇండియా నుంచి తప్పుకున్నాడు. బుమ్రా స్థానంలో టీమిండియా సెలెక్టర్ అజిత్ అగార్కర్ హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు, బుమ్రాను జట్టులోకి తీసుకున్న తర్వాత, అతను వైద్యపరంగా పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని మీడియా నివేదికలు వెలువడిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ, టీం ఇండియా సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఎటువంటి రిస్క్ తీసుకోకుండా, ఈ బౌలర్‌ను రాబోయే ఐసీసీ టోర్నమెంట్‌కు దూరంగా ఉంచారు. నిజానికి, ఆస్ట్రేలియా పర్యటనలో చివరి సిడ్నీ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా జస్ప్రీత్ బుమ్రాకు వెన్నునొప్పి వచ్చింది. ఆ తర్వాత, అతను స్కాన్ కోసం ఆసుపత్రికి వెళ్లాడు. ఆ మ్యాచ్‌లో మళ్లీ బౌలింగ్ చేయలేకపోయాడు. అప్పటి నుంచి, బుమ్రా ఆటకు దూరంగా ఉన్నాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో తన పునరావాసాన్ని కూడా పూర్తి చేసుకున్నాడు. బీసీసీఐ అధికారి ఒకరు పీటీఐకి తెలిపారు. కండిషనింగ్ కోచ్ రజనీకాంత్, ఫిజియో తులసి మార్గదర్శకత్వంలో పునరావాసం పూర్తి చేసుకున్నాడు. అయితే, అతని స్కాన్ నివేదిక కూడా సరైనదే. కానీ ఎన్‌సీఏ అధిపతి నితిన్ పటేల్ బుమ్రాపై తుది నిర్ణయాన్ని అజిత్ అగార్కర్‌కు వదిలేశాడు. ఎన్‌సీఏ చీఫ్ నితిన్ పటేల్ పంపిన నివేదికలో బుమ్రా తన పునరావాసం పూర్తి చేశాడని, స్కాన్ నివేదిక బాగానే ఉందని స్పష్టం చేశాడని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. కానీ, టోర్నమెంట్ ప్రారంభమయ్యే సమయానికి అతను బౌలింగ్ చేయడానికి ఫిట్‌గా ఉంటాడో లేదో తేల్చలేకపోయాడు. ఈ కారణంగానే సెలెక్టర్లు ఎటువంటి రిస్క్ తీసుకోలేదు. అహ్మదాబాద్‌లో సెలెక్టర్ అజిత్ అగార్కర్, గౌతమ్ గంభీర్, రోహిత్ శర్మల మధ్య సమావేశం జరిగింది. దీనిలో జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా గురించి చాలా సేపు చర్చ జరిగింది. చివరికి ఎవరూ బుమ్రాతో రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడలేదు. దీని కారణంగా అతను ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో యువ బౌలర్ హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చారు.

# అహ్మదాబాద్‌లో రోహిత్ సరికొత్త రికార్డ్..



తొలిఅడుగు, : ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీ సాధించాడు. ఆదివారం కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్ 90 బంతుల్లో 119 పరుగులు చేశాడు. కెప్టెన్‌గా తన 50వ వన్డేలో రోహిత్ 12 ఫోర్లు, 7 సిక్సర్లు బాదడంతో భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 305 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. ఐసీసీ ట్రోఫీని గెలుచుకున్న ముగ్గురు భారత కెప్టెన్లలో ఒకరైన 37 ఏళ్ల కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ, చివరి వన్డేలో కూడా భారీ స్కోర్ చేయాలని అంతా భావిస్తున్నారు. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్‌లో చివరి మ్యాచ్ ఫిబ్రవరి 12 బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ 13 పరుగులు చేస్తే, వన్డేల్లో 11,000 పరుగులు పూర్తి చేసిన ప్రపంచంలోనే రెండవ అత్యంత వేగవంతమైన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. రోహిత్ జూన్ 23, 2007న బెల్‌ఫాస్ట్‌లో ఐర్లాండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌తో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు 267 వన్డేల్లో 10,987 పరుగులు చేశాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 11,000 పరుగులు చేసిన రికార్డు విరాట్ కోహ్లీ పేరిట ఉంది. కోహ్లీ తన 230వ వన్డేలో 222వ ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించగా, రోహిత్ ఇప్పటివరకు 259 ఇన్నింగ్స్‌లు ఆడాడు. మూడో వన్డేలోనూ రోహిత్ సెంచరీ సాధిస్తే, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ తర్వాత 50 అంతర్జాతీయ సెంచరీలు సాధించిన మూడో భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచే అవకాశం ఉంటుంది. టెండూల్కర్ తన కెరీర్‌లో 664 మ్యాచ్‌ల్లో 100 సెంచరీలు సాధించగా, కోహ్లీ ఇప్పటివరకు 544 మ్యాచ్‌ల్లో 81 సెంచరీలు సాధించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో రోహిత్, వన్డే క్రికెట్‌లో క్రిస్ గేల్ 331 సిక్సర్ల రికార్డును బద్దలు కొట్టాడు. అతను అహ్మదాబాద్‌లో కనీసం 14 సిక్సర్లు కొడితే, వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్ అవుతాడు. ప్రస్తుతం ఈ రికార్డు పాకిస్తాన్ మాజీ కెప్టెన్, లెజెండరీ ఆల్ రౌండర్ షాహిద్ అఫ్రిది పేరిట ఉంది. తన 19 ఏళ్ల వన్డే కెరీర్‌లో 398 మ్యాచ్‌ల్లో అఫ్రిది 351 సిక్సర్లు బాదాడు.

# రోహిత్ భుజాలపై 8 ఏళ్ల కోహ్లీ ప్రతీకారం?





తొలిఅడుగు,: మూడోసారి టైటిల్ గెలుచుకోవాలనే ఉద్దేశ్యంతో రోహిత్ శర్మ నేతృత్వంలోని టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగనుంది. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమయ్యే ఈ ఐసీసీ టోర్నమెంట్ కోసం అన్ని జట్లు సన్నాహాలు పూర్తి చేసే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో భారత జట్టు ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌తో తన పోరాటాన్ని ప్రారంభిస్తుంది. ఇటువంటి పరిస్థితిలో భారత జట్టు మరోసారి 2002, 2013 నాటి చరిత్రను పునరావృతం చేయడానికి ప్రయత్నిస్తుంది. ఇది 9వ ఛాంపియన్స్ ట్రోఫీ. ఈ టోర్నమెంట్ 8 సంవత్సరాల తర్వాత తిరిగి వస్తోంది. చివరి ఎడిషన్ 2017 సంవత్సరంలో నిర్వహించారు. ఆ ఏడాది పాకిస్తాన్ జట్టు టీమిండియా కలలను చెదరగొట్టి టైటిల్ గెలుచుకుంది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో రెండోసారి రన్నరప్‌గా నిలిచిన బాధను టీమిండియా ఎదుర్కోవాల్సి వచ్చింది. గత 8 ఎడిషన్లలో భారత జట్టు ప్రయాణం గురించి మాట్లాడితే, రెండు టైటిళ్లను గెలుచురెగా, రెండుసార్లు రన్నరప్‌గా నిలిచింది.1998లో జరిగిన తొలి ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు సెమీఫైనల్స్‌కు చేరుకుంది. అక్కడ వెస్టిండీస్ చేతిలో 6 వికెట్ల తేడాతో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. మొదటి ఎడిషన్‌లో భారత జట్టు మూడవ స్థానంలో నిలిచింది. క్వార్టర్ ఫైనల్స్‌లో భారత జట్టు ఆస్ట్రేలియాను 44 పరుగుల తేడాతో ఓడించింది. 2000 సంవత్సరంలో భారత జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో న్యూజిలాండ్ ఆరు వికెట్ల తేడాతో ఓడించడంతో టైటిల్ గెలవాలనే భారత కల చెదిరిపోయింది. ఆ ఎడిషన్‌లో, భారత జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాను 20 పరుగుల తేడాతో, సెమీ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను 95 పరుగుల తేడాతో ఓడించి తొలిసారి ఫైనల్స్‌కు చేరుకుంది. కానీ, భారత జట్టు ఫైనల్‌కు చేరుకోలేకపోయింది.

# చివరి వన్డేలో 2 కీలక మార్పులతో బరిలోకి..

తొలిఅడుగు,, : ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగే 3 మ్యాచ్‌ల సిరీస్‌లోని చివరి వన్డే ఫిబ్రవరి 12, 2025న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనుంది. భారత జట్టు సిరీస్‌ను గెలుచుకుంది. వరుసగా రెండు మ్యాచ్‌లను గెలిచింది. ఫిబ్రవరి 9న కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీ సాధించి తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. ఇప్పుడు, టీం ఇండియా వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని కోరుకుంటోంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ బ్యాడ్ ఫాంకు ముగింపు పలకాలని కూడా భారత జట్టు భావిస్తోంది. బ్యాటింగ్‌లో కీలక పాత్ర పోషించే కోహ్లీ పరుగులు సాధిస్తే, అది ఆతిథ్య జట్టు ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంతో అనుకూలంగా ఉంటుంది. తొలి రెండు వన్డేల్లో భారత్ 4 వికెట్ల తేడాతో తిరుగులేని ఆధిక్యాన్ని సాధించింది, కానీ, రోహిత్ శర్మ సేన 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో ఘోర పరాజయాన్ని చవిచూసిన నరేంద్ర మోడీ స్టేడియంలో విజయం సాధించేందుకు బరిలోకి దిగనుంది. ఈ వన్డేతో ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్, ఇంగ్లాండ్ జట్ల సన్నాహాలకు తెర పడనుంది. ఎనిమిది జట్లు పోటీ పడనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19న కరాచీలో ప్రారంభమవుతుంది. హైబ్రిడ్ హోస్టింగ్ మోడల్ ప్రకారం ఫిబ్రవరి 20న దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. మూడో వన్డే కోసం భారత జట్టు తన ప్లేయింగ్ ఎలెవన్‌లో రెండు మార్పులు చేయవచ్చు అని తెలుస్తోంది. కేఎల్ రాహుల్ స్థానంలో రిషబ్ పంత్‌ను, వరుణ్ చక్రవర్తి స్థానంలో కుల్దీప్ యాదవ్‌ను ప్రయత్నించవచ్చు. భారత్ తరపున రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నారు. విరాట్ కోహ్లీ జట్టులో ముఖ్యమైన బ్యాట్స్‌మన్. స్పిన్ బౌలింగ్‌కు రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ నాయకత్వం వహిస్తుండగా, ఫాస్ట్ బౌలింగ్‌కు హర్షిత్ రాణా, మహ్మద్ షమీ నాయకత్వం వహిస్తారు. మరోవైపు, ఫిల్ సాల్ట్, బెన్ డకెట్ ఇంగ్లాండ్ తరపున ఓపెనర్లుగా అడుగుపెట్టవచ్చు. బ్యాటింగ్ లైనప్‌లో జో రూట్ కీలక పాత్ర పోషిస్తాడు. ఆదిల్ రషీద్ స్పిన్ బౌలింగ్ దాడికి నాయకత్వం వహిస్తుండగా, సాకిబ్ మహమూద్, గస్ అట్కిన్సన్ ఫాస్ట్ బౌలింగ్ దాడికి నాయకత్వం వహిస్తారు.

